# ప్రజలకు ఇబ్బంది లేకుండా రైల్వే బ్రిడ్జి నిర్మాణంపై మంత్రి సత్యకుమార్ దృష్టి

**- వంతెన నిర్మాణం కోసం పలు ప్రదేశాలను పరిశీలించిన బృందం**

**ధర్మవరం రూరల్, జూన్ 27 ప్రభాతవార్త**

పట్టణంలోని కదిరి రైల్వే గేట్ వద్ద వంతెన నిర్మాణాన్ని ప్రజలకు అనుకూలంగా ఉండి, ఎవరూ నష్టపోకుండా నిర్మాణాన్ని పూర్తి చయాలన్నది రాష్ట్ర, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఉద్దేశమని వంతెన పరిశీలన బృంద సభ్యులు తెలిపారు. మంత్రి సత్యకుమార్ ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని కదిరి రైల్వే గేట్ వద్ద వంతెన పనులపై అధికారులు సమీక్ష నిర్వహించారు. మంత్రి సత్యకుమార్ ఇంజినీరింగ్ సలహాదారు శివ ప్రసాద్ రెడ్డి, ఆర్ అండ్ బి డీఈ నాగపుల్లంరావు, కమిషనర్ రామ్‌కుమార్ గతంలో ఉన్న అలైన్‌మెంట్ కాకుండా ఇతర ప్రదేశాలలో వంతెనను నిర్మించే విధంగా అధికారులు పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి సత్యకుమార్ వంతెన నిర్మాణంలో ప్రజలు ఎక్కువ నష్టపోకుండా మరోవైపు తక్కువ ఖర్చుతో అందరికీ అనుకూలమైన ప్రాంతంలో రైల్వే వంతెన నిర్మాణం చేపట్టాల్సిందిగా ఆదేశజంచారని, ఈ విషయమై తాము పలు ప్రాంతాలను పరిశీలించి వంతెన నమూనాలను మంత్రికి తెలియజేసి పనుల పురోగతిని వివరిస్తామని తె లిపారు. ఈ కార్యక్రమంలో ఒంటేరు శ్రీనివాసులురెడ్డి, సత్యకుమార్ కార్యాలయ సిబ్బంది హరీష్, మల్లి, మాజీకౌన్సిలర్ కోళ్లమోరం చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లైంగిక వేదింపుల అంశంపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం

**- సాక్షాలతో సహా ఎమ్మెల్యేకి చూపించిన ఏఎన్‌ఎంలు**

**- వైద్యునిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**



రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు వినతిపత్రం అందజేస్తున్న ఏఎన్‌ఎంలు

**చెన్నేకొత్తపల్లి, జూన్ 27 ప్రభాతవార్త**

రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండలంలో సంచలనం రేపిన లైంగిక వేదింపుల అంశంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ఎస్ గేటు ప్రాథమిక ఆసుపత్రి వైద్యుడు ఉదయ్, ఏఎన్‌ఎంలపై లైంగిక వేదింపులకు పాల్పడుతున్న అంశం ఇప్పటికే జిల్లాలో కలకలం రేపింది. తమను డాక్టర్ లైంగికంగా వేదిస్తున్నాడంటూ ఆసుపత్రికి సంబంధించిన పలువురు ఏఎన్‌ఎంలు పుట్టపర్తిలో డీఎంహెచ్ మంజుల వాణికి ఫిర్యాదు చేశారు. దీంతో డీఎం హెచ్ ఆదేశాల మేరకు వైద్యుల క మిటీ బృందం ఎ న్ఎస్ గేట్ ఆసుపత్రికి చేరుకుని విచారణ చేపట్టింది. గురువారం ఏఎన్‌ఎంలు ఈ అంశాన్ని మాజీ మంత్రి పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లారు. వైద్యుడు చేసిన వాట్సాప్ చాట్‌ను సునీతకు చూపించారు. సాక్షాలు ఉన్నా.. వైద్యునిపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించడంపై పరిటాల సునీత ఒకింత సీరియస్ అయ్యారు. వెంటనే డాక్టర్ ఉదయ్‌పై చర్యలు తీసుకోవాలని డీఎం అండ్ హెచ్ఓకి సూచించారు. మహిళల పట్ల ప్రభుత్వ కార్యాలయాల్లోనే ఇలాంటి వేదింపులు ఉంటే ఇక బయట పరిస్థితి ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని తమప్రభుత్వం క్షమించే ప్రసక్తే లేదని ఆమె స్పష్టం చేశారు. ఏఎన్‌ఎంలకు ధైర్యంచెప్పి.. కచ్చితంగా చర్యలు ఉంటాయని భరోసా ఇచ్చారు.

# రామోజిరావు చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే,మాజి మంత్రి పల్లె



రామోజిరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పల్లె సింధూరరెడ్డి

**పుట్టపర్తి రూరల్ జూన్ 27 ప్రభాతవార్త**

పత్రికా రంగానికి ఎనలేని కృషి చేసిన వ్యక్తి దివంగత రమోజీరావు అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా పుట్టపర్తి పట్టణంలోని టిడిపి కార్యలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి,మాజి మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి వేరువేరుగా రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనాడు ఈటీవీ స్థాపించి వేల మందికి జీవితాలను ప్రసాదించారన్నారు.అలాగే ఆయన చేసిన సేవలను కొనిమాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యసాయి భజన మండలి ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు సత్యనారాయణమూర్తి

**పుట్టపర్తి రూరల్ జూన్ 27 ప్రభాతవార్త**

భగవాన్ సత్యసాయి బాబా భజన మండలి ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.గురువారం కొత్తచెరువు మండల పరిధిలోని ఇరగంపల్లి గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమానికి సత్యసాయి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణమూర్తి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.తొలుత సర్వధర్మ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం గ్రామంలోని పుర వీధులలో గ్రామసంకీర్తన నిర్వహించారు.ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సత్యసాయి సేవా సంస్థలలో నాలుగు విభాగాలు ఉంటాయాని ఈ విభాగాలలో ఆధ్యాత్మి,సేవా,యువజన,విద్యా విభాగాల ద్వారా నిర్వహించు సేవా కార్యక్రమాల గురించి ఆయన వివరించారు.అనంతరం జిల్లా ఆధ్యాత్మిక విభాగపు ఇన్‌చార్చ్ శంకర్‌నారాయణ మాట్లాడుతూ సత్యసాయి సేవా సంస్థలలో సభ్యులకు ఉండవలసిన నియమాలు,బాలవికాస్,భజన సాధనను గురించి వివరించారు.అనంతరం కన్వీనర్ మరియు సభ్యులను నియమించడం జరిగింది.అనంతరం హారతితో ఈ కార్యక్రమం ముగిసింది,ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు సేవాదళ్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులకు పెట్టుబడి సాయం ఒకే సారి ఇవ్వాలి - ఏపి రైతు సంఘం

పుట్లూరు, జూన్ 27 ప్రభాతవార్త

రైతులకు ఈ ఖరీఫ్‌లో పెట్టుబడి సాయం విడతల వారిగా కాకుండా ఒకేసారి ఇవ్వాలని, వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్ల ప్రక్రియ రద్దు చేయాలని, తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో ద్వారా ప్రకటించిన సాగుసాయం 20 వేల రూపాయలను ఈ ఖరీఫ్ సీజన్‌లో అందించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చే ప్రక్రియను చేపట్టి రుణాలు అందించాలని, రైతులకు డ్రిప్పులు, స్ప్రింక్లర్లను 90 శాతం సబ్సిడీతో అందించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రైతులు, కౌలు రైతుల సాగుసాయం ఎకరాకు 15 వేల రూపాయలు ఇవ్వాలని, పెరిగి ఉత్పత్తి ఖర్చుల కనుగుణంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి పంట రుణాలు మూడు లక్షల రూపాయల వరకు వడ్డీ లేకుండా 5 లక్షల రూపాయల వరకు పావలా వడ్డీతో ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో వున్న కాలవలను శుభ్రం చేయిం చాలన్నారు. వేరుశనగ, కంది తదితర విత్తనాలను 90 శాతం రాయితీ అందచేయా లన్నారు. వ్యవసాయానికి అవసరమైన ఎద్దులు, బండ్లు, నాగలి, తదితర వాటికి కొనుగోలుపై 50 శాతం సబ్సిడీతో అందించాలని, తెలుగు దేశం ప్రభుత్వం మేనిఫెస్టో ద్వారా ప్రకటించిన సాయం రైతుకు 25 వేల రూపాయలు ఈ ఖరీఫ్ సీజన్‌లోనే అందించాలన్నారు. ఉపాధి పథకాన్ని వ్యవసాయ రం గానికి అనుసంధానం చేయాలని కోరుతూ వినతిపత్రం అం దచేశారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షులు టి.బాలగుర్రయ్య, ఉపాధ్యక్షులు బి.చిన్నకృష్ణుడు, మండల కార్యదర్శి సత్తార్ గోపాల్, సిపిఐ సీనియర్ నాయకులు బి.గురు పరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.చిన్న కుళ్లాయప్ప, మండల సహాయ కార్యదర్శులు గోపాలకృష్ణ, వీరయ్య, మండల నాయకులు ఓబుళయ్య, ఓబుళరెడ్డి, కాకర్ల కుళ్లాయప్ప, రైతులు అంకిరెడ్డి, అంజినప్ప, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందచేస్తున్న రైతు సంఘం నాయకులు

# కొత్త చట్టాల పై పోలీసులకు అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం

**శ్రీసత్యసాయిజిల్లా జూన్ 27 ప్రభాతవార్త**



అవగాహన కల్పిస్తున్న సుదర్శన్‌రెడ్డి

జులై 1 నుండి అమలు కానున్న కొత్త చట్టాలపై శ్రీసత్యసాయి జిల్లాలోని పోలీస్ అధికారులకు,మరియు సిబ్బందికి అవగాహన మరయు శిక్షణాకార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సబ్ డివిజన్‌లలో కొత్త చట్టాలపై ఐటి కోర్ టీం చెందిన వారు అవగాపన కార్యక్రమాలు చేపట్టారు.ధర్మవరం, పెనుకొండ,హిందుపురం,కదిరి,సబ్ డివిజన్లో పోలీస్ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పుట్టపర్తి జిల్లా ఐటీ కోర్ టీం సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో జూలై 1వ తేది నుండి దేశంలో అమలు కాబోతున్న కొత్త చట్టాలపై సిసిటిఎన్ఎస్ అప్లికేషన్‌లో వచ్చిన అప్డేట్స్ మరియు ఈ సక్షా యాప్,ఎన్‌సిఆర్‌బి,సన్‌కలం యాప్,డిజి లాకర్ యాప్ ఎలా ఇన్‌స్టాల్ చేసుకొవాలని వాటిని ఇన్వెస్టిగేషన్‌లో ప్రతి సబ్ డివిజన్ పట్టణ కేంద్రం లో డిఎస్‌పి.సిఐ.ఎస్ఐ పోలీస్ సిబ్బంది వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కొత్త చట్టాలపై వారికి క్షుణ్ణంగా వివరించి,ప్రతి ఆఫిసర్‌కు ట్రెనింగ్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలు తనిఖీ చేసిన సిడిపిఓ



రికార్డులను పరిశీలిస్తున్న సిడిపిఓ అనురాధ

**గోరంట్ల జూన్ 27 ప్రభాతవార్త**

గోరంట్ల మండల పరిధిలో గల పలు అంగన్వాడీ కేంద్రాలను గురువారం సోమందేపల్లి సిడిపిఓ అనురాధ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. మండలం లలోని గోరంట్ల 5,యర్రయ్యగారి పల్లి, ఈ గంగంపల్లి 1,2 అంగన్వాడీ కేంద్రాలు ఆకస్మిక తనిఖీ చేస్తు సిజనల్ వ్యాదులు పట్ల జాగ్రత్తగా వహించాలని అంగన్వాడీ కేంద్రం లోపలి పరిశ్రుభతతో పాటు పరసరాలు కూడా శుభ్రంగా ఉంచుకోవాలని చేతులు శుభ్రపరుచుకున్న తరువాతే ఆహారం వడాలని తాజా కూరగాయలు ఆకుకురలు వంటకు ఉపమోగించాలని మెనో ప్రకారం వంట చేయాలని తెలిపారు.అలాగే కేంద్రంలో ఆహారం నిల్వలు,రికార్డులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గోరంట్ల సెక్టార్ సూపర్వైజర్ రజిత కొండాపురం సూపర్వైజర్ నాగరాణి ఉన్నారు.

# మంత్రిని కలిసిన బిజెపి నాయకులు.



మంత్రిని పుష్పగుచ్చం అందజేస్తున్న లక్ష్మినారాయణ.

**గోరంట్ల జూన్ 27 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి మరియు చేనేత శాఖ మంత్రి సవితమ్మనను గురువారం పెనుకొండ తెలుగుదేశం కార్యాలయంలో గోరంట్ల బిజెపి నాయకులు బోయ లక్ష్మినారాయణ హరి విష్ణువర్ధన్ రెడ్డి,మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే భవిష్యత్‌లో మరిన్ని పదవులు అలంకరించి ఇలాగే ప్రజాసేవ అంకితం కావాలని ఆకాంక్షించారు.

# మంత్రిని కలిసిన పుట్టపర్తి బిజెపి నాయకులు.



సత్యసాయి బాబా చిత్రపటాన్ని బహుకరిస్తున్న బిజెపి నాయకులు.

**పుట్టపర్తి రూరల్ జూన్ 27 ప్రభాతవార్త**

పెనుకొండలో బిసి సంక్షేమ మరియు చేనేత శాఖ మంత్రి సవితమ్మని పుట్టపర్తి బిజెపి జనసేన నాయకులు గురువారం ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా ఆమెకు బిసి సంక్షేమ హస్టళ్లలో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారని వసతులు కల్పించాలని చేనేత కార్మికులకు గిట్టుబాటు ధరలు అభించక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వారి సమస్యల పైన స్పందించాలని కోరారు.చేనేత రంగాన్ని అభివృద్ది పరిచే విధంగా చేనేత పరిశ్రమ స్థాపనకు కృషి చేయాలని కొరారు.అనంతరం ఆమెను దుశ్శాలువాతో సత్కరించి సత్యసాయి చిత్రపటాన్ని బహుకరించారు.ఈ సందర్బంగా బిజెపి రాష్ట్ర కల్లుగీత కార్మికుల కన్వీనర్ హరికృష్ణ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండమరాజు,జిల్లా మీడియా కీన్వనర్ జ్యోతి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# ఘర్షణ కేసులో గాయపడిన వ్యక్తి మృతి

పుట్లూరు, జూన్ 27 ప్రభాతవార్త

మండలంలోని కోమటికుంట్ల గ్రామంలో తేదేపా, వైసిపికి చెందిన ఇరువర్గాలు ఘర్షణపడిన సంఘటనలో వైసిపికి చెందిన ఏరికలయ్య అనే వ్యక్తి తీవ్రంగా గాయపడి బెంగుళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కళ్యాణదుర్గం డిఎస్‌పి శ్రీనివాసులు, సిఐ సుబ్రమణ్యం, స్పెషల్ పార్టీ పోలీసులతో కవాతు నిర్వహించారు.

# ఎమ్మెల్సీ భూమిరెడ్డి తనయుడి దాతృత్వం

**- మాతృశ్రీ వృద్ధాశ్రమ నిర్వహణకు రూ 15 వేలు విరాళం**

ఓబుళదేవరచెరువు, జూన్ 27, ప్రభాతవార్త : రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపా ల్‌రెడ్డి తనయుడు సాయి శ్రీనివాస్‌రెడ్డి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఓడిసి మం డల కేంద్రంలో గురువారం అమడగూరు మండలం గాజు లపల్లిలోని శ్రీమాతృశ్రీ వృ ద్ధాశ్రమానికి తనవంతుగా ఆశ్ర మ నిర్వాహకురాలు అరుణ జ్యోతికి రూ 15 వేలు విరాళం అందచేశారు. టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామాంజులునాయుడు, తెలుగు యువత నాయకులు సాకివేల శ్రీనివాసులు, టిఎన్ఎస్ఎఫ్ బోనాల బాలక్రిష్ణ, రమే ష్, టిడిపి నాయకులు మీసేవ సుధాకర్, డ్రిప్పు నాగరాజు, బోనాల రామా ంజినేయులు, తెలుగు మహిళా నాయకురాలు సరళ తదితరుల సమక్షంలో ఈ మొత్తాన్ని అందచేశారు. ఆశ్రమ నిర్వాహణకు తన వంతు సాయం ఎప్పుడూ ఉంటుందని సాయిశ్రీనివాస్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.



విరాళం అందచేస్తున్న ఎమ్మెల్సీ తనయుడు

# నవోదయ ప్రవేశానికి ఎంపికైన గ్రామీణ విద్యార్ధిని గగన

ఓబుళదేవరచెరువు, జూన్ 27, ప్రభాతవార్త : నవోదయ విదా ్యలయంలో 9వ తరగతి ప్రవేశానికి వడ్డీవారిపల్లి గ్రామానికి చెందిన ఏవిఎస్ ట్రేడర్స్ యజమాని ఇందుకూరి ఆదినా రాయణరెడ్డి కుమార్తె గగన అనే విద్యార్థిని ఎంపికయింది. గగన జీవనజ్యోతి పాఠశాలలో చదువుకుంటూ 2024-25 నవోదయ ఎంట్రెన్స్ టెస్ట్‌కు హాజరయింది. గురువారం ప్రభుత్వం ప్రకటించిన ఫలితాల్లో ఓసి కేటగిరిలో నవోదయ ప్రవేశానికి అర్హత సాధించింది. డివిజన్ పరిధిలో గగన మాత్రమే నవోదయ ప్రవేశానికి అర్హత సాధించడం వల్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. లేపాక్షి నవోదు విద్యాలయంలో ప్రవేశానికి అర్హత సాధించిన గగనకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, తోటి విద్యార్థులు అభినందనలు తెలియచేసి హర్షం వ్యక్తం చేశారు.



విద్యార్థిని గగన

# విషజ్వరాలపై విద్యార్థులకు అవగాహన

యాడికి, జూన్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం వైద్య సిబ్బంది మలేరియా వ్యతిరేక మాసోత్స వము సందర్భంగా విష జ్వరాలైన మలేరియా, డెంగ్యూ లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మురుగునీరు నిల్వ వున్న ప్రదేశంలో దోమల వ్యాప్తి జరగకుండా తీసుకోవ ల్సిన ముందస్తు జాగ్రత్తలు, ఆ నీటిపై వివిధ రసాయనాలు చల్లడం వల్ల దోమలు వృద్ధి చెందవని తదితర వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మలేరియా వ్యాధి నిరోధక అధికారి శ్రీనివాసులు, సిహెచ్ఓ జుబేదా, పిహెచ్ఎన్ వెంకటలక్ష్మి, సూపర్‌వైజర్ రాంప్రసాద్‌గౌడ్, ఏఎన్‌ఎం మరియమ్మ, ఆశా కార్యకర్తలు, ప్రధానోపా ధ్యాయులు నాగన్న, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శ్రీనివాసులు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పరిశీలించనున్న న్యాక్ బృందం

తాడిపత్రిరూరల్, జూన్ 27 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ శివారులోని ఆటోనగర్ వద్ద వున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలను న్యాక్ బృందం త్వరలో పరిశీ లిం చనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయ లక్ష్మి తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల న్యాక్ అక్రిడియేషన్ కొరకు ఐక్యుఎ సబ్‌మీట్ చేశారు. త్వరలో నేషనల్ అసెస్మెంట్ అక్రిడియేషన్ కౌన్సిల్ వారి బృందం తాడిపత్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి రికార్డులు, కళాశాల కార్యక్రమాలను, విద్యా నాణ్యతను పరిశీలించి న్యాక్ బృందం అత్యుత్తమ గ్రేడ్‌ను కేటాయిం చనున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

# కోమటికుంట్ల గ్రామంలో పోలీసు కవాతు

పుట్లూరు, జూన్ 27 ప్రభాతవార్త

మండలంలోని కోమటికుంట్ల గ్రామంలో కళ్యాణదుర్గం డిఎస్‌పి శ్రీనివాసులు, స్థానిక సిఐ సుబ్ర మణ్యం ఆధ్వర్యంలో గురువారం పోలీసులు కవాతు నిర్వహించారు. కోమటికుంట్ల గ్రామంలో తేదేపా, వైసిపికి చెందిన ఇరువర్గాలు ఘర్షణ పడిన సంఘటనలో వైసిపికి చెందిన ఏరికలయ్య అనే వ్యక్తి తీవ్రంగా గాయపడి బెంగుళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. దీంతో గ్రామంలో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుం డా స్పెషల్ పార్టీ పోలీసులతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రశాంత వాతావరణంలో వుండాలన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ పార్టీ బలగాలు, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామంలో పోలీస్ కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

# బెంగళూరు నగర నిర్మాత కెంపేగౌడ సేవలు అవిస్మరణీయం

**- కెంపేగౌడ జయంతి వేడుకల్లో మేయర్ ముల్లంగి నందీష్**

**బళ్లారి, జూన్27, ప్రభాతవార్త;**



చిత్రపటానికి పుష్పాంజలితో నివాళులు అర్పిస్తున్న మేయర్ నందీష్, డిప్యూటీ మేయర్ సుకుంలు

నవ బెంగళూరు నగర నిర్మాత, వీరపరాక్రమసూరుడు, రాష్ట్ర ప్రభువుగా కీర్తిస్తున్న కెంపేగౌడ జనసామాన్యుల బాగుకోసం శ్రమించిన మహాపురుషుడని నగర మేయర్ ముల్లంగి నందీష్ అభిప్రాయం వ్యక్తం చేశారు. నగరంలోని కల్చరల్ కాంప్లెక్స్ ఆవరణలో గురువారం శ్రీ కెంపేగౌడ జయంతి కార్యక్రమంలో చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి నివాళులు అర్పించారు. సుమారు 52 సంవత్సరాలపాటు బెంగళూరు నగరాన్ని పాలించిన కెంపేగౌడ విజయనగరరాజుల కాలంలో తనదైన ప్రతిభాపాటవాలు, పోరాటాలు జరిపిన ధైర్యశాలి అని, అయితే విజయనగర రాజుల చేతిలో హంపీ సమీపంలో ఆనేగుంది జైలులో బందీ అయ్యారని, కప్పం చెల్లించి బెంగళూరు చేరుకుని నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దిన ఘనత ఆయనది చెప్పారు. ఈ సందర్భంలో లిడ్కర్ అధ్యక్షుడు ముంద్రగి నాగరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కెంపేగౌడ బెంగళూరులో ప్రజలకు దాహం తీర్చేందుకు వేల సంఖ్యలో చెరువులు నిర్మించారని, నేటికీ ఆ చెరువులు ప్రజోపయోగ్యంగా ఉన్నాయని, భూగర్భ జలమట్టం కాపాడడంలో కీలకపాత్ర వహిస్తున్నాయని, విద్యార్థులు కూడా మొబైల్ ఫోన్‌లు పక్కనపెట్టి ఇటువంటి మహాపురుషుల సాహసగాథలు తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంలో పలువురు ఉపన్యాసకులు కెంపేగౌడ జీవిత చరిత్రను వివరించారు. డిప్యూటీ మేయర్ డి.సుకుం, పాలికె అధికారి అబ్దుల్‌రహమాన్, తహసీల్దార్ గురురాజ్, కన్నడ-సంస్కృతిశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.నాగరాజ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అవినీతిని నియంత్రించాలంటూ సీపీఐ(ఎం) కార్యకర్తల ప్రతిఘటన

**బళ్లారి, జూన్27, ప్రభాతవార్త;**



డి.సి. కార్యాలయంలో ప్రతిఘటన చేస్తున్న సీపీఐ(ఎం) కార్యకర్తలు

రాష్ట్రంలో పెరుగుతున్న అవినీతి, అక్రమాలను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం)కు చెందిన వందలాది మంది కార్యకర్తలు డి.సి. కార్యాలయంలో ప్రతిఘటన చేపట్టారు. ఆదాయాన్ని పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నెత్తిన ధరల పెంపు భారం మోపుతున్నదని చెప్పారు. సార్వజనికుల భూములతో పాటు ఇతర ఆస్తుల్ని విక్రయించే చర్యకు పాల్పడుతున్న రాష్ట్ర ప్రభుత్వపు చర్యను సీపీఐ(ఎం) బలంగా ఖండిస్తుందని ప్రతిఘటనకు నేతృత్వం వహించిన నాయకుడు జె.సత్యబాబు ఆరోపించారు. అసలే కరువుతో అల్లాడిపోతున్న ప్రజలకు నిత్యావసర సరుకుల ధరల పెంపు మరింత కుంగదీస్తున్నదని, పెట్రోల్, డీజిల్ ధరలను రూ.3 పెంచిన కొన్ని రోజులకే నిత్యం ఉపయోగించే పాల ధరను కూడా రూ.2 నుంచి రూ.3 వరకు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని, పెంచిన ధరలను తక్షణమే తగ్గించాలని ముఖ్యమంత్రికి రాసిన వినతి పత్రాన్ని జిల్లాధికారి కార్యాలయం అధికారికి అందజేశారు. ప్రతిఘటనలో సీపీఐ(ఎం) కార్యదర్శి జె.చంద్రకుమారి, సభ్యులు యు.ఎర్రిస్వామి, ఎం.తిప్పేస్వామి, వి.పి.నవీనా, ఎ.మల్లమ్మ, రాణిఎలిజబెత్, విజయలక్ష్మి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బళ్లారిలో 19 కేజీల అక్రమ గంజాయి స్వాధీనం- ఇద్దరు అరెస్ట్

**బళ్లారి, జూన్27, ప్రభాతవార్త;**



పోలీసులు స్వాధీనపరుచుకున్న గంజాయిని చూపిస్తున్న జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్ బండారు

జిల్లా సైబర్, మాదకద్రవ్యాల అక్రమ నియంత్రణ విభాగం పోలీసులు మెరుపు కార్యాచరణ జరిపి, అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల్ని అదుపులోకి తీసుకొని వారి నుంచి 19 కేజీల గంజాయిని స్వాధీనపరుచుకున్నట్లు జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్ బండారు తెలిపారు. తన కార్యాలయంలో గురువారంనాడు పత్రికాగోష్టిలో వివరాలు తెలిపిన ఎస్పీ, ఈ కేసులో వాహీద్, చాంద్‌బాషాలను అరెస్ట్ చేసి విచారించగా ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు నుంచి గంజాయిని తెప్పించినట్లు తెలిపారని, ఈ కేసులో పరారీలో ఉన్న మరో నలుగురు నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో గంజాయిని సాగుచేయడంలేదని, అయితే పొరుగున గల ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా నుంచి, అనంతపురం జిల్లా నుంచి తెప్పిస్తున్నట్లు సమాచారం ఉన్నదన్నారు. నగరంలో మత్తుకు బానిసలైన యువకులు, ఇతర వ్యక్తులకు నిందితులు గంజాయిని విక్రయిస్తున్నట్లు తెలిసింది. సైబర్ క్రైమ్ డీఎస్పీ సంతోష్‌చవాణ్, ఇన్‌స్పెక్టర్ రమాకాంత్, పీఎస్ఐ వలీబాషా తదితర బృందం ఈ కార్యాచరణలో పాల్గొన్నట్లు, వీరికి నగదు రివార్డును అందజేస్తున్నట్లు ఎస్పీ రంజిత్‌కుమార్ బండారు తెలిపారు. జిల్లాలో సైబర్ క్రైమ్, అక్రమ దందాలపై పోలీసులు నిరంతరం నిఘావేసి ఉన్నట్లు, ఎప్పటికప్పుడు కార్యాచరణ చేసి కేసుల్ని చేధిస్తారని వివరించారు.

# ప్రభంజనం సృష్టించిన తాడిపత్రి పెంగ్విన్ మాంటిసోరి ఐఐటి అకాడమీ విద్యార్థులు

తాడిపత్రిఅర్బన్, జూన్ 27 ప్రభాతవార్త



ప్రతిభ చూపిన విద్యార్థులు

తాడిపత్రి పట్టణంలోని పెంగ్విన్ మాంటిసోరీ ట్యూషన్ సెంటర్, అనుబంధ సంస్థ తాడిపత్రి స్టడీ సెంటర్‌కు చెందిన పిఎం యశస్వి నేషనల్ ఏజెన్సీ టెస్ట్‌లో ఆల్ ఇండియా 174వ ర్యాంక్ సాధించాడు. అదేవిధంగా 9వ తరగతి ఎంట్రెన్స్ పరీక్షలో జి.ఆదిత్యవర్ధన్ అద్భుత ప్రతిభ కనబరిచాడు. దీంతో పెంగ్విన్ మాంటిసోరీ ట్యూషన్ సెంటర్, అనుబంధ సంస్థ తాడిపత్రి స్టడీ సెంటర్ యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈ ట్యూషన్ సెంటర్ పూర్వ విద్యార్థి తాడిపత్రికి చెందిన పి.సురేష్ ఐఐటి అడ్వాన్స్ ఎంట్రెన్స్ పరీక్షలో ఆల్ ఇండియా 2193వ ర్యాంకు సాధించడం సంతోషంగా వుందని పెంగ్విన్ మాంటిసోరీ ట్యూషన్ సెంటర్, అనుబంధ సంస్థ తాడిపత్రి స్టడీ సెంటర్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఇంటర్, 10వతరగతి సప్లిమెంటరీ ఫలితాల్లో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మం చి మార్కులు సాధించిన, ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పెంగ్విన్ మాంటిసోరీ ట్యూషన్ సెంటర్, అనుబంధ సంస్థ తాడిపత్రి స్టడీ సెంటర్ యాజమాన్యం మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంగ్విన్ మాంటిసోరీ ట్యూషన్ సెంటర్, అనుబంధ సంస్థ తాడిపత్రి స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ జి.నాగేంద్ర, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ఎస్.షబ్బీర్‌హుస్సేన్, పెంగ్విన్ మాంటిసోరి ప్రీ అండ్ ప్లే స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.బుష్రా పాల్గొన్నారు.

09ATP27_09ATP27.qxd 27-06-2024 PM 10:44 Page 1






## బెంగళూరు నగరం ప్రపంచ ప్రసిద్ధి చెందటానికి కెంపెగౌడ ప్రభువు కారకులు
### - సిఎం సిద్దరామయ్య



కెంపెగౌడ విగ్రహానికి పూలు చల్లి గౌరవం సూచిస్తున్న ముఖ్యమంత్రి సిద్దరామయ్య.

బెంగళూరు,జూన్27,ప్రభాతవార్త ప్రతినిధి

బెంగళూరు నగరం ప్రపంచ ప్రసిద్ధి చెందిన నగరంగా అభివృద్ధి అయ్యేందుకు కెంపేగౌడ ప్రభువు అమలుచేసిన కార్యక్రమాలే కారణమని ముఖ్యమంత్రి సిద్దరామయ్య చెప్పారు.ఆయన గురువారం బెంగళూరులోని కంఠీరవ ఇండోర్ స్డేడియం వద్ద నాడ ప్రభువు కెంపేగౌడ 515వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలహారం వేసి ఆ తరువాత మీడయాతో మాట్లాడారు.బెంగళూరు నగరానికి ఇంతటి కీర్తి రావటానికి కెంపేగౌడ ప్రభువు అనుసరించిన విధానాలే కారణమని చెప్పారు. బెంగళూరులో 16వ శతాబ్దంలోనే వృత్తుల వారుగా నగర వీధుల్ని నిర్మించి వేలాది కుటుంబాలకు ఆశ్రయం కల్పించారని గుర్తు చేసుకున్నారు.శ్రీకృష్ణ దేవరాయల కాలంలోనే బెంగళూరు ను నిర్మించి అనేక చెరువులను నిర్మించారని చెప్పారు.ప్రజారంజకంగా పరిపాలన చేసిన కెంపేగౌడ ప్రభువు వలన బెంగళూరులో వృత్తి ఆధారంగా చిక్కపేట,బళేపేట,నగర్త పేట,తిగళ రపేట,దొడ్డపేట మార్కెట్లను నిర్మించారు.ఆయన పరిపాలన కర్ణాటక కాంగ్రెస్ సర్కారుకు ప్రేరణ అయ్యిందని చెప్పారు.సభలో ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్,శివరాజ్ తంగడగి విశ్వఒక్కలిగర సంస్థాన స్వామి కుమార చంద్రశేఖర స్వామి తదితరులు పాల్గొన్నారు. సిఎం అంతకుముందు విధానసౌధ ముందు ఉన్నకెంపేగౌడ కాంస్య విగ్రహానికి పూలహారం వేశారు.

## కర్ణాటకలో అటవీ భూముల సంరక్షణకు శాటిలైట్ ఆధార నిఘా వ్యవస్థకు మంత్రి ఆదేశాలు

బెంగళూరు,జూన్27,ప్రభాతవార్త ప్రతినిధి



అటవీశాఖ మంత్రి ఈశ్వరఖండ్రే

కర్ణాటకలో అడవుల ఆక్రమణలను నివారించేందుకు, అడవుల సరిహద్దులను నిర్ణయించేందుకు ఉపయోగించేందుకు వాడుతున్న శాటిలైట్ రిమోట్ సెన్సింగ్ వ్యవస్థ మాదిరిగానే అడవుల నరికివేత అటవీభూముల ఆక్రమణలను నివారించేందుకు ఒక హెచ్చరిక సందేశాల వ్యవస్థను సిద్ధం చేయాలని మంత్రి ఈశ్వర ఖండ్రే అధికారులను ఆదేశించారు. ఆయన గురువారం బెంగళూరులో అటవీ అధికారుల ఉన్నతస్థాయి సమావేశంలో మాట్లాడారు.అడవుల నాశనం నరికివేత రవాణా,అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు శాటిలైట్ రిమోట్ సెన్సింగ్ సిస్టం మాదిరిగా ఫారెస్టు అధికారులను సిబ్బందిని హెచ్చరించే నిఘా సందేశాల రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయాలని కోరారు.దీనివలన కోట్లాది రూపాయల కర్ణాటక అడవుల ఆక్రమణలను అరికట్టవచ్చని చెప్పారు.ఏదేని ప్రాంతంలో రిజర్వు ఫారెస్టులో చోరుల చౌరబాటు విలువైన చెట్టనరికివేత దృశ్యాలను శాటిలైట్ద్వారి సేకరించి సదరు సమాచారాన్నిఆయా రేంజీ ఫారెస్టు అధికారులకు ఫారెస్టు వాచర్లకు క్షణాల్లో పంపితే చోరులను అరికట్టవచ్చని ఉదాహరణలతో వివరించారు.చిక్కమగళూరు కొడగు,మైసూరు,బెళగావి హాసన్,శివమొగ్గ జిల్లాల్లో చాలా మటుకు అటవీ అంచు ప్రాంతాలను ఆక్రమణలకు గురయ్యాయని చెప్పారు.ఇకపై ఇలాంటి ఆక్రమణలు జరక్కుండా పోలీసులు నివారించాలని కోరారు.

## బళ్లారి జిల్లాలో 19లక్షల రూపాయల గంజాయిని స్వాధీనం
### - ఇరువురు దుండగులు అరెస్టు

బళ్లారి,జూన్27,ప్రభాతవార్త ప్రతినిధి

బళ్లారి జిల్లా సిసిబి పోలీసులు గురువారం రూపనగుడి ప్రాంతంలో అక్రమంగా గంజాయిని విక్రయించే ముఠాపై దాడిచేసి 19కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుంది.వివరాల్లోకి వెళితే బళ్లారిలోని రూపనగుడి ప్రాంతానికి చెందిన వాహిద్,చాంద్‌పాషా అనే ఇరువురు దుండగులు తమ సహచరులతో కలసి అక్రమంగా గంజాయి విక్రయిస్తున్నారు.ఈసమాచారం తెలుసుకున్న పోలీసులు దాడిచేసి ఇరువురిని అరెస్టు చేశారు.ఈ ముఠాలోని మరో నలుగురు తప్పించుకుని పరారయ్యారు. ఈమేరకు బళ్లారి గ్రామీణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది.

## బిజెపి నాయకుడు ఆర్.అశోక్‌పైన సర్కారు దర్యాప్తు చేయాలి : కాంగ్రెస్ పార్టీ డిమాండ్

బెంగళూరు,జూన్27,ప్రభాతవార్త ప్రతినిధి

బెంగళూరు దక్షిణ తాలూకాలోని బిఎం కావల్ ప్రాంతంలోని సర్కారు భూములను బిజెపి నాయకులకు కట్టబెట్టిన ప్రతిపక్ష నేత ఆర్.అశోక్ పైన సర్కారు వెంటనే కేసుపెట్టి దర్యాప్తు జరపాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది.బెంగళూరులోని కెపిసిసి కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆపార్టీ ప్రతినిధి కెపిసిసి మీడియా విభాగం అధ్యక్షుడు రమేశ్‌బాటు మాట్లాడారు.ఆర్.అశోక్ గతంలో బెంగళూరులో ల్యాండ్ గ్రాంట్ కమిటి అధ్యక్షుడిగా ఉన్న కాలంలో నిబంధనలకు వ్యతిరేకంగా బిఎం కావల్ ప్రాంతంలోని 2500 ఎకరాల భూములను తన ఆప్తులకు బిజెపి నాయకులకు మంజూరు చేశారని ఆరోపించారు.దీనిపై 2018లోనే కేసు దాఖలైందని చెప్పారు.అయితే తన గురించి పరువునష్టం దావాను కోర్టులో వేసేందుకు అశోక్ ప్రయత్నించగా సదరు కేసుపట్ల న్యాయస్థానం నిలుపుదల ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించిందని చెప్పారు.ముఖ్యమంత్రి సిద్దరామయ్యను టార్గెట్ చేసి ప్రతి విషయంలోను చిల్లరమల్లర ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్ష నాయకుడు అశోక్ పైన సర్కారు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈకేసుకు సంబంధించిన అన్ని దాఖలాలను రమేశ్‌బాబు విలేకరులకు విడుదల చేవారు.




బెంగళూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కెపిసిసి మీడియా అధ్యక్షుడు రమేశ్‌బాబు తదితరులు

## ఢిల్లీలో కెంపేగౌడ జయంతిని ఆచరించిన కేంద్రమంత్రులు

బెంగళూరు,జూన్27,ప్రభాతవార్త ప్రతినిధి



కేంద్రమంత్రులు కుమారస్వామి సోమణ్ణలు కెంపెగౌడ జయంతిని ఆచరిస్తున్న దృశ్యం

బెంగళూరు నగర నిర్మాత కెంపేగౌడ రాజు 515వ జయంతిని పురస్కరించుకుని గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రులు కుమారస్వామి, సోమణ్ణ అక్కడి కర్ణాటక భవన్‌లో కెంపేగౌడ జయంతి సభలో పాల్గొని కెంపేగౌడ మహారాజును సంస్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో కోలారు ఎంపీ మల్లేశ్‌బాబు తదితరులు పాల్గొనారు. ఈ ఇరువురు కేంద్రమంత్రులు బెంగళూరు నగరనివాసులు కావటంతో కెంపేగౌడ జయంతిలో పాల్గొని బెంగళూరు నగర నిర్మాతను స్మరించుకున్నారు.

## డికె.శివకుమార్‌కు సిఎం కుర్చీ వదిలిపెట్టాలి
### - కెంపెగౌడ జయంతిసభలో ఒక్కలిగల సంస్థానం స్వామిజీ మనవి

బెంగళూరు,జూన్27,ప్రభాతవార్త ప్రతినిధి

కర్ణాటకలో నిరుడు జరిగిన విధానసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లువేసి 135సీట్లలో గెలిపించిన ఒక్కలిగ సమాజానికి సేవలు అందించేందుకు సిఎం సిద్దరామయ్య తన కుర్చీని ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్‌కు వదిలిపెట్టాలని విశ్వ ఒక్కలిగర సంస్థాన స్వామి కుమార చంద్రశేఖర స్వామి సిఎంకు మనవి చేశారు.బెంగళూరులో గురువారం కర్ణాటక సర్కారు ఏర్పాటుచేసిన బెంగళూరు నగరనిర్మాత కెంపెగౌడ ప్రభువు 515జయంతి సభలో పాల్గొన్న స్వామీజి ఈమేరకు సిఎంను కోరారు.తామంతా డికె.శివకుమార్ సిఎం అవుతారని కాంగ్రెస్‌పార్టీకు మద్దతు ఇచ్చాము.ఇకనైనా సిద్దరామయ్య తన సిఎం పదవీను డికె.శివకుమార్‌కు కట్టబెట్టాలని కోరారు.ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రులు పాల్గొన్న ఈ సభలో ఒక్కలిగ సమాజం స్వామి చేసిన మనవికు సిఎం చిరునవ్వుతో జవాబిచ్చారు.ఆ తరువాత మీడియాతో మాట్లాడిన సిఎం ముఖ్యమంత్రి పదవీని స్వామిజీ అడిగారని వదిలిపెట్టటం కుదరదు.సిఎంగా ఎవరు పనిచేయాలో కాంగ్రెస్ అధిష్టానం సూచనల మేరకు కొనసాగుతుందని చెప్పారు.ఆ తరువాత సిఎం డిసిఎంలు ఢిల్లీలో జరిగే కర్ణాటక ఎంపీల సమావేశానికి కలసి వెళ్లారు.

## తుమకూరు జిల్లాలో అట్టికా గోల్డ్ కంపెనీ ఎండి అరెస్టు

తుమకూరు,జూన్27,ప్రభాతవార్త ప్రతినిధి

తుమకూరు జిల్లా తురువెకెరె పట్టణంలో గురువారం ఉదయం టౌన్‌పోలీసులు అట్టికా గోల్డ్ కంపెనీ బాధ్యుణ్ణి అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తురువెకెరె పట్టణంలో ఒక దుండగుడు దొంగిలించిన బంగారు ఆభరణాలను సదరు అట్టికా కంపెనీవారు అక్రమంగా కొనుగోలు చేయటంతో పోలీసులు దాడి చేసి కంపెనీ ఎండిని అట్టికాబాబును అరెస్టు చేశారు.ఈ కంపెనీకి కర్ణాటకలో పలు పట్టణాల్లో బంగారు నగల షాపులు ఉన్నాయి.దీంతోపాటు ఈ కంపెనీ నగల యజమానుల నుంచి పాత బంగారాన్నికొనుగోలు చేస్తున్నారు.ఇదే ఈ కంపెనీ ఎండి అరెస్టుకు కారణమైంది.తురువెకెరె పట్టణంలో చోరీ అయిన బంగారునగలను ఈ కంపెనీ కొనుగోలు చేసిందని సోదాల్లో తేలటంతో పోలీసులు అరెస్టు చేసి బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు.

## కళ్యాణ కర్ణాటక ప్రాంతంలో రోడ్డు ప్రమాదం
### - ఒకరి మృతి పదిమందికి గాయాలు

విజయనగర జిల్లా,జూన్27,ప్రభాతవార్త ప్రతినిధి

కళ్యాణ కర్ణాటక ప్రాంతంలోని విజయనగర జిల్లా హులికెరె వద్ద గురువారం వేకువ జామున సంభవించిన లారీ టెంపోట్రాక్స్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో పదిమంది గాయాలపాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు విజయనగర నుంచి కొప్పళ్ జిల్లా గంగావతికి పెళ్లి నిశ్చితార్థానికి వెళుతున్న పెళ్లి బృందం ఉన్న టెంపోట్రాక్స్ వాహనం రోడ్డు పక్కన ఆగిఉన్న లారీని ఢీకొట్టడంతో ప్రమాదం సంభవించి స్థలంలో కృష్ణప్ప అనే వ్యక్తి మృతి చెందగా టెంపోలోని పదిమంది గాయపడ్డారు.పోలీసులు స్థలానికి చేరుకున గాయపడిన వారిని గంగావతి ఆసుపత్రికి తరలించారు.ఈమేరకు కేసు నమోదు చేసుకున్నారు.

## అధిక సుంఖం వసూళ్లు చేస్తే చర్యలు తప్పవు : ఎమ్మెల్యే ఎంఎస్.రాజు
### - కూరగాయల మార్కెట్‌కు దారి లేకపోతే ప్రజలు ఎలా వస్తారు
### - వారంలోపు మార్కెట్‌కు అడ్డంగా ఉన్న రేకుల షెడ్డులను తొలగించాలి



విక్రయ దారుల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, జూన్ 27 ప్రభాతవార్త

మడకశిర పట్టణంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ కూరగాయాల సంత మార్కెట్‌లో అధికంగా సుంకాలు వసూలు చేస్తే విషయాన్ని ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు దృష్టికి తీసుకురావాలని కూరగాయాల విక్రయ దారులకు సూచించారు. అధికంగా ఎవరు డబ్బులు అడిగినా చెల్లించ వద్దని వెంటనే తమ దృష్టికి తీసుకొని వస్తే మీకు న్యాయం జరుగుతుందని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో కూరగాయాల విక్రయదారులన ఉంచి ఒక్కొక్కరితో అత్యధికంగా డబ్బులు సుంకం వసూలు చేశారని, ఎమ్మెల్యే ఎంఎస్.రాజుతో కూరగాయాల విక్రయ దారులు మొరపెట్టుకున్నారు. నగర పంచాయితీ అధికారులను వెంటనే పిలిపించి కూరగాయాల విక్రయ దారుల దగ్గర అధిక సుంకం వసూలు చేస్తే అధికారులపై కూడా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కూరగాయాల విక్రయ దారుల దగ్గర ఒక్కొక్కరితో కేవలం ఎనిమిది రూపాయలు మాత్రమే తీసుకోవాలని సూచించారు. స్వయంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారం లోపు సంత మార్కెట్‌కు అడ్డంగా ఉన్న రేకుల షెడ్డులను వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులకు ఆయన సూచించారు. పాత టెండర్ రద్దు చేసి కొత్త టెండర్ వేయాలని అధికారులకు సూచించారు. మార్కెట్ విక్రయదారులకు ఎదురయ్యే సమస్యలను అన్ని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని రోడ్డుతోపాటు మౌలిక వసతులు కల్పించి కూరగాయాలు కొనేందుకు వచ్చే ప్రజలకు కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నరసింహారాజు, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భర్త, కాంట్రాక్టర్ అక్కంపల్లి బాబు, కళ్లుమరి సర్పంచు నాగరాజు, నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి రాజీనామ యోచనలో ప్రజాప్రతినిధులు.....?
### -అదికారంలో ఉన్నన్నాళ్ళు ప్రజాప్రతినిధులకు విలువలేదు
### -పార్టీమారే యోచనలో మండల ముఖ్యనాయకులు
### -కమలంలో సంప్రదింపులు జరిగాయన్న విమర్శలు

బ్రహ్మసముద్రం జూన్ 27 ప్రభాతవార్త,

వైసీపిపార్టీ అధికారం కోల్పోయి నెలరోజులు గడవకముందే పార్టీ ప్రజాప్రదినిధులు పక్కచూపులు చూస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.అధికారంలో వున్నప్పుడు ప్రజాప్రతినిధులకు కార్యకర్తలకు గ్రామస్థాయిలో మండల స్థాయిలో సరైన గుర్తింపు కేక వైసీపి నాయకులు కొందరు ఎన్నికలకు ముందే పార్టీమారే యోచనలో మంతనాలు జరిపారన్న విమర్శలు వినిపించాయి అదికాస్త బెడిసికొట్టడంతో ఎన్నికల్లో వైసీపి పార్టీలోనే వుంటూ నామమాత్రపు ప్రచారంలోపాల్గొన్నారన్న విమర్శలు వినిపిస్తున్నారు.అధికారంలోవున్న ఐదు సంవత్సరాలు మండల స్థాయి నాయకులు ప్రజాప్రతినిధులు ఎవరికివారే అన్నట్టు పార్టీకార్యకలాపాలు నిర్వహించారు మండలంలో వైసీపిని గ్రామస్థాయినుండి మండలస్థాయి వరకు సరైన నాయకుడులేక వర్గాలుగా విడివిడిగా కార్యక్రమాలు నిర్వహించిన ప్రజాప్రతినిధులు 2024 ఎన్నికల్లో మండల వ్యాప్తంగా 39 బూతులకు గాను రెండు బూతుల్లో సొల్పమెజారిటీతో మినహా 37 భూతుల్లో తెదేపాకు అత్యదిక మెజారిటీరావడానికి వర్గవిభేదాలు కారణమన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఎన్నిలు జరిగి నెల గడవకముందే కొందరు ప్రజా ప్రతినిధులు తెదేపా తీర్థంపుచ్చుకోవాలని వైసీపి పార్టీ సభ్యత్వానికి రాజీనామచేసి తెదేపాలోచేరి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుని పదవిని లాక్కోవాలని రహస్యమంతనాలు జరిగాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.మండల మహిళా ప్రజాప్రతినిధి పార్టీకోసం కష్టపడి ప్రజలకు సేవచేయాలన్న సంకల్పంతో రాజకీయాల్లోకివచ్చి ప్రజాప్రతినిధిగా ఎన్నికఅయిన రోజునుండి అటు ఎంయల్ఎగాని మండల నాయకులు కార్యకర్తలు సహకరించకపోవడంతో ఎన్నికల్లో తనవంతు ప్రచారం వైసీపికి అందించకుండా వున్నారు.ప్రజలకు సేవచేయాలన్న ఉద్దేశంతో పార్టీమారుతారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.కొందరు నాయకులు పార్టీలో మెలగలేక తెదేపాలో చేరలేక కమలంతో దోస్తీకి పావులు కదుపుతున్నన్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి ఏదేమైనా రాబోయెనెలరోజుల్లో మండల వైసీపిలో అనేక మార్పులు జరుగుతాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో ఉచిత మెగా డిఎస్సీ కోచింగ్ అనూహ్య స్పందన

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 27 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా డిఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్‌కు అనూహ్య స్పందన వస్తోంది. ఉదయం నుంచి నిరుద్యోగులు నమోదు చేసుకుంటున్నారు. ఇప్పటికె ఒక రోజులో 200 మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఇప్పుడు నేరుగా కళ్యాణదుర్గం ప్రజావేదిక శెట్టూరు రోడ్డులో నిరుద్యోగులు వెళ్లి దరఖాస్తు తీసుకొని నింపి ఇవ్వాల్సి ఉంది. ఆసక్తి గల వారు దరఖాస్తు పూరి తచేసి ఇవ్వాలని వారు తెలిపారు. దరఖాస్తుతోపాటు రీసెంట్ పాస్ ఫోటోలు-2, ఇంటర్మిడియెట్ సర్టిఫికెట్, బిఇడి, డిఇడి సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, 10వ తరగతి మార్క్స్ మెమో, డిగ్రీ మార్క్స్ మెమో, ఇతర కోర్సుల సర్టిఫికెట్లు, ఓటరు కార్డు అందివ్వాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9143535535లో సంప్రదించాలని వారు తెలిపారు.

## బాలికల భద్రత అందరి బాధ్యత..



మాట్లాడుతున్న కంబదూరు ప్రాజెక్టు మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని వనజ అక్కమ్మ

శెట్టూరు, జూన్ 27 ప్రభాతవార్త

మండలంలోని యాటకల్లు గ్రామంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్‌డిటి మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు అరికడదాం-ఆడబిడ్డలను కాపాడుకుందాం అనే కార్యక్రమం టీం లీడర్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముందుగా అమ్మాయిలకు లఘు చిత్రాల ద్వారా ప్రస్తుత సమాజంలో ఎదురైయ్యే సమస్యల్ని ఎలా ఎదుర్కోవాలి అనే విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంబదూరు ప్రాజెక్టు మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని వనజ అక్కమ్మ, మండల విద్యాధికారి శ్రీధర్ విచ్చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానసిక, శారీరక ఒత్తిడికి గురి కావడం, ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలిపారు. ఆర్‌డిటి టీం లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ.. సమాజంలో బాలల పట్ల వివక్షత తీవ్రరూపం దాల్చిందని బాల్య వివాహాలు, బాలలపై లైంగిక వేదింపులు ఎక్కువ అవుతున్నాయని బాలలను, వారికున్న హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌళి, ఉపాధ్యాయులు అపర్ణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాధమ్మ, వైద్య సిబ్బంది సరోజమ్మ, నమృత, జాన్సన్, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మాజీ సర్పంచు మృతి



నివాళులు అర్పిస్తున్న వైకాపా నేతలు

కంబదూరు, జూన్ 27 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకుడు కంబదూరు మాజీ సర్పంచు నీలి నరసింహప్ప (94) వృద్ధాప్య అనారోగ్య సమస్యలతో బాధపడుతూ గురువారం తెల్లవారు జామున మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకొన్న కంబదూరు మండలం వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. పితృ వియోగం కలిగిన వైసీపీ నాయకుడు నీలి శంకరప్పను ఓదార్చి, పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని ఆయనకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్పంచుగా నరసింహప్ప చేసిన సేవలు ఎనలేనివని వారు కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో జడ్పిటిసి గుద్దెళ్ల నాగరాజు, బిసి సెల్ గోవిందు, జిల్లా ఎస్టీ సెల్ నాయకుడు గంగాధర్, ఎంపిటిసి మల్లేష్, ఈడిగ పవన్, రవి, మాజీ డీలర్ రాజు, ఈడిగ హరి తదితరులు ఉన్నారు.

## ఇంటర్ సప్లిమెంటరీలో పెరిగిన ఉత్తీర్ణత-శాతం

లేపాక్షి, జూన్ 27 ప్రభాతవార్త

లేపాక్షి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత నెలలో జరిగిన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల శాతం పెరిగినట్లు లేపాక్షి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహబూబ్‌బాష తెలిపారు. ఇంటర్ బైపిసిలో 25 మంది మొదటి సంవత్సరం పరీక్షలు వ్రాయగా ఇందులో 20 మంది పాసై 80 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ సిఇసి గ్రూపులో 14 మంది పరీక్షలు వ్రాయగా 7 మంది ఉత్తీర్ణులయ్యారు. గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం పెరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి
### -రైతు సంఘం నాయకుల డిమాండ్



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి, జూన్ 27 ప్రభాతవార్త

ఈ ఏడాది సకాలంలో వర్షాలు రావడంతో పంటలు సాగుచేయడానికి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం తహశీల్దార్ బాలా నరసింహులుకు రైతు సంఘం నాయకులు గోవిందరెడ్డి, తదితరులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం పంటలు పండక రైతులు అప్పుల ఊబిలో కూరుకపోయారని దీంతో విత్తనాలు, ఎరువులు కొనే పరిస్థితిలో కూడా రైతులు లేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే 50 శాతం సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా కౌలు రైతులకు సాగు సాయం ఎకరాకు 15 వేల రూపాయలు ఇవ్వాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంకటేశప్ప, శంకర్‌రెడ్డి, హరి, నాగప్ప, గంగప్ప, మెహబూబ్‌బాష, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం



కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది

లేపాక్షి, జూన్ 27 ప్రభాతవార్త

లేపాక్షి అంగన్‌వాడి సెక్టార్ పరిధిలోని కల్లూరు, నాయనిపల్లి గ్రామ పంచాయతీలో గల పిల్లలకు గురువారం గ్రాడ్యుయేషన్ డే, అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఓంకారంతో అక్షరాభ్యాసాన్ని సిడిపిఒ రెడ్డి రమణమ్మ ప్రారంభించారు. అనంతరం సిడిపిఒ మాట్లాడుతూ మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులను అంగన్‌వాడి కేంద్రానికి పిలిపించి ప్రీస్కూల్‌కు అలవాటు పడేలా చేయాలని చిన్నారుల తల్లులకు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి టిడిపి పార్టీ అంగన్‌వాడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీలక్ష్మీ, బిపిసి వరుణ్, జ్యోతి, ఉపాధ్యాయులు, శ్రీనివాసులు, అంగన్‌వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి
### - ఎస్సీ, ఎస్టీ, జేఏసీ కంబదూరు మండల అధ్యక్షులు డాబా రమేష్

కంబదూరు, జూన్ 27 ప్రభాతవార్త



ఎస్సీ, ఎస్టీ, జేఏసీ కంబదూరు మండల అధ్యక్షులు డాబా రమేష్

మండలంలో ఉన్న అన్ని గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్సీ, ఎస్టీ, జేఏసీ మండల అధ్యక్షులు డాబా రమేష్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధానంగా గురుకుల పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుళ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు మినరల్ వాటర్, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించానలి ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుత నీటి కాలుష్యం వల్ల డయేరియా ప్రజబలుతున్న తరుణంలో సంబంధిత అధికారులు గురుకుల పాఠశాల తరగతులు పూర్తిగా ప్రారంభం కాకముందే పాఠశాల స్థితిగతులను పరిశీలించాలని ఆయన కోరారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాల విషయంలో ఇబ్బందులు తలెత్తితే విద్యార్థుల తరుపున పోరాడేందుకు సిద్దంగా ఉన్నామన్నారు.

## ఎస్పీ చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ఎస్ఐ

కంబదూరు, జూన్ 27 ప్రభాతవార్త




ఎస్పీ చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎస్ఐ

ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన సాధారణ ఎన్నికల్లో భాగంగా కంబదూరు మండలంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి పోలింగ్ పూర్తి అయ్యేందుకు శాంతి భద్రతల విషయంలో ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు చేపట్టి ఎంతో బాధ్యతా యుతంగా విధి నిర్వహణలో భాగంగా అంకిత భావంతో పనిచేసిన కంబదూరు ఎస్సై ఆంజినేయులు సేవలను గుర్తించింది పోలీస్‌శాఖ, ఈ సందర్భంగా ఆయన గురువారం అనంతపురం జిల్లా ఎస్పీ గౌతమిశాలి చేతుల మ ఈదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ప్రశంసా పత్రం అందుకున్న ఆయనకు స్టేషన్ సిబ్బంది, మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## విద్యుత్‌తీగలు తెగిపడి ఇద్దరు ఆటో డ్రైవర్లు మృతి

మంగళూరు,జూన్27,ప్రభాతవార్త ప్రతినిధి

మంగళూరు నగరంలో కురుస్తున్న జోరు గాలివానల వలన అక్కడ పలుచోట్ల కరెంటు తీగలు తెగి పడిపోయాయి.పట్టణంలో పాండేశ్వర ప్రాంతంలోని రోసారియో స్కూల్ పక్కన గురువారం ఉదయం ఆటోడ్రయివర్ తన ఆటోరిక్షాను నీళ్లతో కడుగుతుండగా అక్కడ తెగిపడిన కరెంటు తీగలను చూసుకోకుండా తొక్కడంతో విద్యుత్ షాక్ తగిలి స్థలంలో గిలగిలా కొట్టుకుంటుండగా దీనిని చూసిన మరో డ్రయివర్‌ను అతడిని రక్షించేందుకు వెళ్లి కరెంట్‌షాక్‌కు గురై అక్కడికక్కడె మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆటోరిక్షా డ్రయివర్లు రాజు,దేవరాజు అనే యువకులు ఈ ప్రమాదంలో మృతి చెందారు .వెంటనే స్థానికులు జోక్యం చేసుకుని మెస్కాం కంపెనీకు తెలపగా ఆ లైనులో కరెంటును నిలుపుదల చేశారు.ఈమేరకు పాండేశ్వర పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేసుకున్నారు.కోస్తాజిల్లాల్లోని మంగళూరు ఉడుపి ఉత్తరకన్నడ జిల్లాలో బుధవారం నుంచి జోరువర్షాలు కురుస్తున్నాయి.వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి.పాఠశాలలకు కాలేజీలకు శలవులు ప్రకటించారు.

